INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:2(5), February:2021
Online Copy Available: www.ijmer.in

'జీవన భాష' కవితా వస్తు వైవిధ్య చిత్రణ – ఒక పరిశీలన

-శ్రీమతి అలువాల శ్రీలత
తెలుగు అధ్యాపకురాలు
తెలుగు భాష పరిశోధకురాలు,
TSWRDC(W) సూర్యాపేట,
తెలంగాణ రాష్ట్రం

సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలు పొట్టకూటి కోసం ఎన్నో రకాలైన పనులు చేస్తారు. కొందరు తమ శారీరక కష్టాన్ని నమ్ముకుంటారు. కొందరు వ్యాపారం, ఉద్యోగాలు చేస్తారు. మోసాలు, దొంగతనాలు వంటి అరాచకమైన పనులు చేసి కూడా మరికొందరు జీవిస్తారు. ఎవరికీ అన్యాయము చేయకుండా ఎవరిని కష్టపెట్టకుండా చేసే పనులు ఎన్నో ఉన్నాయి. అలాంటి శ్రమైక జీవనానికి సంబంధించిన పనులతోకవిని ఆకర్షించి కవి మనసును చలింపచేసి కవిత రాసే దిశగా ప్రేరేపించిన పని "పాత బట్టలకు కొత్త బాసండ్లు, స్త్రీలు బాసండ్లు అమ్మే పని". ఆచార్య ఎన్. గోపి గారు "జీవన భాష" కవితలో పనిలో గొప్ప తనమే కాదు నిరంతరం శ్రమించే మహిళలను కూడా ఎంతో గౌరవంగా కష్టజీవిగా, కుటుంబానికి ఆధారంగా ఎంతో ఉదాత్తమైన, ఉన్నతమైన స్త్రీగా తనను ఆదర్శప్రాయంగా తీర్చి దిద్దారు.

కవిపరిచయం:

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని బహుముఖాలుగా క్రీయాశీలంగా సుసంపన్నం చేస్తున్న కొద్ది మంది కవుల్లో ఆచార్య ఎన్. గోపీ గారు ఒకరు. తన ప్రతిభతో ఏ వస్తువునైనా కవితా మయం చేయగల శక్తి కలవాడు "నానీలకు నాన్నగా" ప్రసిద్ధి పొందారు. ఈయన నల్లగొండ జిల్లా భువనగిరి పట్టణంలో 25 జూన్ 1948 సం॥లో జన్మించారు. లక్ష్మమ్మ, చెన్నయ్య వీరి తల్లిదండ్రులు.

ఆచార్య ఎన్. గోపీ గారు ఎన్నో వ్యాసాలు, విమర్శనా గ్రంథాలు, పరిశోధన గ్రంథాలు, యాత్రాచరిత్రలు వ్రాశారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కవి 'జలగీతం' దీర్ఘకావ్యం, 9 భాషల్లోకి అనువాదం పొందింది. కాలాన్ని నిద్రపోనివ్వను అనే వచనా కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు శాఖలో ఆచార్యులుగా, డీన్‌గా, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రసాహిత్య అకాడమీలో తెలుగు విభాగానికి సలహాదారులుగా ఉన్నారు. జాతీయ స్థాయిలో అకాడమీ పక్షాన సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు సలహాలను అందిస్తూనే నిరంతరంగా కవితా సృజన చేస్తున్న కవి డా॥ ఎన్. గోపీ గారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:2(5), February:2021
Online Copy Available: www.ijmer.in

ఆచార్య ఎన్. గోపీగారు 30 పుస్తకాలు ప్రచురించారు అందులో 11 కవితా సంకలనాలు ఉన్నాయి. ఇవి మాత్రమే గాక తెలుగు సాహిత్యంలో 20 నుండి 25 లక్షరాలతో సాగే 'నానీలు" అనే సూక్ష్మ కవితా పద్ధతిని ప్రవేశపెట్టారు. తెలుగు సాహిత్య అకాడమీలో పురస్కారాలతో పాటుగా అనేక సాహిత్య పురస్కారాలను అందుకున్నారు. నిరంతరం సాహితీ సృజనతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు. తెలుగు సాహిత్యానికి ఆధునిక సామాజిక మానవీయ సంబంధ బాంధవ్యాల పరిమళాలను అద్ది మట్టి మనుషుల శ్రమను వారిలోని కళా నైపుణ్యాలను, ఉదాత్తమైన, ఉన్నతమైన మానవ సంబంధాలను మన మనస్సులో చెరగని ముద్రలుగా వేసే విధంగా ఆవిష్కరిస్తున్నారు.

ఆచార్య ఎన్. గోపీగారి కవితల్లో మానవీయత, ప్రగతిశీలత, సృజన శీలత, పల్లె వర్ణనలు ప్రధానంగా ఉంటాయి. ఏ సంఘటనను చిత్రించిన ఆర్ద్రత, ఆలోచన పురివిప్పిన సంయమనభావమే ప్రధానంగా ఉంటుంది. అటువంటిదే గోపి గారి కలం నుండి జాలువారి నమస్తే తెలంగాణ పత్రికలో అచ్చయిన "జీవ భాష" కవిత. కుటుంబ జీవనం కోసం ఒక మహిళ పడే కష్టం అదీ ఎవరినీ బాధ పెట్టకుండా, ఎవరికీ అన్యాయంచేయకుండా తన కష్టంతో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ ముప్పై ఎళ్ళుగా మహిళ బాసండ్లు అమ్మి పనిచేస్తూ తన సంసారాన్ని ఎలా వెళ్లదీసిందో గమనించిన కవి హృదయం కరిగి జాలువారిన కవిత ఈ జీవన భాష.

'జీవన భాష' వస్తు వైవిధ్య చిత్రణ

"పాత బట్టలకు కొత్త బాసాండ్లు" ఇస్తామంటూ లయబద్ధంగా సోరారా అందరికి వినబడేటట్లు పాడుతూ వీధి వీధి తిరిగి ఇళ్లలో పేరుకు పోయిన పాత బట్టలను అపురూపంగా తీసుకొని, కొత్త సామన్లతో ప్రజల కళ్లల్లో కాంతి నింపుతుంది. ఈ కవితతో ఒక యువతి తను చేసే పనిలో నిబద్ధతను, నాణ్యతను, పట్టుదలను సాహసాన్ని, ధైర్యాన్ని ఎంతో చక్కగా వివరించారు. ఆమె గొంతెత్తి అందరికీ వినబడే విధంగా పలికే మాటలు హృద్యంగా పాటలాగా ఉన్నాయని, ఆమె ఎన్నెన్ని వీధులు తిరుగుతూ తన వ్యాపారాన్ని పెంచుకుంటూ, మనుషులతో మంచి సంబంధాలు నెరపుతూ, ప్రపంచీకరణ నేపధ్యంలోని వైవిద్యానికి, విస్తరణకు సంబంధించిన ఒక మంచి ఉదాహరణగా ఉంటూ ఒక కొత్త అర్థాన్ని ఇచ్చిందంటూ వివరించారు. ఆమెను అద్భుతమైన మట్టి మగువగా తీర్చిదిద్దారు. సామాన్ల బుట్టను తన తలపై ఎంత చక్కగా బ్యాలెన్స్ చేస్తుందో తెలిపారు. తన శారీరక అందాన్ని కాదు తను బ్యాలెన్సు చేసుకుంటున్న గంపను, తన జీవితాన్ని చూడాలనీ ఆమెలోని గొప్ప తనాన్ని వివరించారు. కవి 30 సంవత్సరాలుగా ఇలా కష్టపడి అమ్ముకునే మహిళను పరిశీలించి తన మనసులోని భావాలను చక్కని కవిత రూపంలో ఎంతో వైవిధ్య భరితంగా వివరించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:2(5), February:2021
Online Copy Available: www.ijmer.in

ఎందరో ఎవో సాకులు చెప్పి పనులు దొరకలేదని సోమరులుగా ఉంటూ కాలాన్ని వృధా చేస్తూ గడపుతారు. ఇంకా ఎన్నో చెడ్డ పనులు చేస్తూ సమాజ ద్రోహులుగా జీవిస్తారు. ఇటువంటి వారికి ఇంకా కష్టపడి జీవించేవాళ్ళకు సైతం ఆమెను ఒక ఆదర్శమూర్తిగా తీర్చిదిద్దాడు. ఈ స్త్రీ ఒక్కతే గంప నెత్తిన ఎత్తుకుని నడుస్తూ వీధులలో వెళ్తుంది. అప్పుడు ఆమె సాహసం, ధైర్యం ఎంతో గొప్పగా అనిపిస్తుంది. ఆమె నడుస్తూ కాలాన్ని, దూరాన్ని వెనక్కి నెట్టి వేస్తుంది. కుటుంబం కోసం తనుపడే కష్టం విరామం లేకుండా చేసే పని వల్ల తన కుటుంబం క్షేమంగా ఉందో లేదో అనే విచారాన్ని కూడా వ్యక్తం చేసారు కవి.

శ్రామిక ఔన్నత్య వ్యక్తీకరణ:

ఆమె పెట్టే కేకను అరుపుగా కాక ఒక సంగీత శకలం లాగా శ్రామిక లయగా వివరించారు. ఉన్న వాళ్ళను, లేని వాళ్ళను సమన్వయం చేసే పని అనీ, హైదరాబాద్‌లోని ఏ ప్రాంతాలు తిరిగిందో కూడా పొందికగా వివరించారు. ఆమె ఎటువంటి తప్పు, మోసం చేయట్లేదు. గౌరవంగా తనకష్టాన్ని నమ్ముకుని బ్రతుకుతుంది. పనిచేసే క్రమంలో వచ్చే చెమటను ఒక పవిత్రమైన ఆత్మగౌరవ జలంగా వివరించారు. తన కుటుంబం అనే సముఱాన్ని దాటడానికి తను శాయశక్తులా కృషి చేస్తుంది. ఆమె యువతిగా మొదలై వృద్ధురాలు అయ్యే వరకు ఆమె చేసే పని వల్ల ఎలా బక్క చిక్కిందో తన కాళ్ళు ఎంత అరిగిపోయాయి. ముంగురులు పలుచబడ్డాయి అని మెడలు వంకర్లు తిరిగాయి అని వర్ణించాడు. మానవ సంబంధాలు పెంచడంతో ఆమె చేసే పని సామాజానికి ఎంతో ఆదర్శం అని కవి భావిస్తారు.

తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ నడుస్తూ నడుస్తూ ఒక సంచార కావ్యాన్ని లిఖించిందని అన్నారు. ఇటువంటి వాళ్ళు అసామాన్యులు. వీళ్ళు ఎవరికి ఆదర్శాలు చెప్పారు. వాళ్ళ జీవితాన్ని కొనసాగిస్తారు. అంతే, హృదయంతో ఇటువంటి జీవితాలను చూసినపుడు ఒక చక్కని కవితలా, కావ్యంలా పుట్టుకొస్తుంది.

నేడు ఎన్నో రకాల మాల్స్‌లు వచ్చి చిన్న వ్యాపారులకు జీవితం లేకుండా చేశాయి. అయినప్పటికీ వెనకడుకు వేయకుండా ఎంతో ఆత్మ విశ్వాసంతో తన కుటుంబాన్ని బతికించుకోవడానికి మాల్‌లను వెక్కిరిస్తున్నట్టుగా చిన్న పడవ సైతం సముద్రాన్ని దాటుతూ ముందుకు సాగుతున్నట్టుగా ఎంతో ఆత్మ గౌరవంతో తన పని కొనసాగిస్తూ ఆ శ్రామిక స్త్రీ ముందుకు సాగుతుంది.

ఆమె చేసే పనిలో భాగంగా "పాత బట్టలకు కొత్త బాసాండ్లు" అంటూ కేక ఎంత గట్టిగా ఎంత పద్ధతిగా ఒక పాటలాగా లయబద్ధంగా ఉంటూ చెవులకు ఇంపుగా అనిపిస్తుంది అని అది ఒక కష్టజీవి పాడే అందమైన పాటలాగా ఉంటుందని వివరించారు. తను చేసే పనిలో సహాయము

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:2(5), February:2021
Online Copy Available: www.ijmer.in

అందించాలని చుట్టకుదురుగా మారిపోవాలని కవి హృదయం వెల్లడించారు. నెత్తిమీద పెట్టుకున్న గంపను పట్టుకోకుండా, కిందపడకుండా బ్యాలెన్స్ చేస్తూ ఎంతో నేర్పుగా నడుస్తుందని ఇలా తన కుటుంబాన్ని చక్కగా బ్యాలెన్స్ చేసుకుంటుందని తెలిపారు. ఆమె నడిచే క్రమంలో ఆమె శారీర అందాన్ని కాదు చూడవలసింది శ్రమ అందాన్ని అని తెలిపారు. తన కుటుంబ పోషణకై ఎలాంటి తప్పటడుగులు వేయకుండా గౌరవంగా నిత్యం శ్రమించి కష్టపటి బ్రతుకుతుంది. అందుకే ఆమె చిందించే ప్రతీ చెమట చుక్క ముత్యాలకన్నా విలువైన ఆత్మగౌరవ జలం అని అభిప్రాయం వెలిబుచ్చారు.

నేటి యువత పని చేయకుండా బద్ధకస్తులుగా మారిపోతున్నారు. ఎవరైనా ఏ మాత్రం కష్టపడకుండా సుఖంగా జీవించడానికి అలవాటు పడుతున్నారు. అటువంటి వాళ్ళకు ఈ శ్రామిక స్త్రీ ఆదర్శం. అన్ని ప్రాంతాలు ఒంటరిగా తిరిగుతుంది. అందరితో మంచి సంబంధాలను నెరువుపుతుంది. వ్యాపారం స్వంగా కొనసాగిస్తూ ప్రజలకు ఇచ్చి పుచ్చుకోవడాలు నేర్పిస్తుంది. ఎందరో ఇళ్ళలో పేరుకుపోయిన చెత్తను తను ఎంతో అపురూపంగా పోగు చేసి కొత్తవాటికి అందిస్తుంది. ప్రపంచీకరణలో భాగంగా ఇదొక నవీనమైన పద్ధతి పాటిస్తుంది. తన కుటుంబ పోషణ కోసం తను ఎంత తపన పడుతుందో చేసే పనిలో మనకు అర్థమయ్యేలా మనసుకు హత్తుకునాలా ఎంతోచక్కగా కవితా రూపంలో వివరించారు. ఆమె పడె కష్టం, తన కుటుంబాన్ని ఒడ్డుకు వేసిందో లేదో కానీ తన వంతుగా చేసే ఆమె ఈ కష్టం మాత్రం ఎప్పటికీ తన జ్ఞాపకాల్లో నిక్షిప్తమై ఉంటుంది అని కవి తన అభిప్రాయాన్ని తెలిపాడు.

నిజమే ఇటువంటి వాళ్ళను చూస్తే ఎంతో గౌరవంగా కలుగుతుంది. ఎవ్వరికీ తల్లొకుండా కష్టపడి తన కుటుంబాన్ని పోషించుకుంటుంది. అదీ ఎవరికీ ఉపయోగపడని వాటిని సేకరించి ఉపయోగపడే వస్తువులు ఇచ్చి సమాజ సేవ చేస్తుంది. ఆమె అను నిత్యం శ్రమించి, మానవ సంబంధాలను పెనవేసుకున్న ఒక శ్రమైక జీవి.

చిన్నప్పటి నుండి చూస్తున్న ఆమె కనిపించకపోతే ఆమె ఏం చేస్తుందో అని ఆలోచించడం వల్ల తనను కవి ఒక ఆత్మీయ విహంగంలా అభిప్రాయపడ్డాడు. ఈ కవితలో ఆమె సాహసం, ధైర్యం, తెగువ, పట్టుదల, సంకల్పం శ్రమైక జీవనం ఎంతో ఆదర్శప్రాయం అని నేటి యువతకు తెలియచెప్పారు. శ్రమలో ఉన్న గొప్పతనాన్ని, అట్టడుగు వర్గాలలోని స్త్రీ ఔన్నత్యాన్ని ఈ కవిత ద్వారా సమాజానికి తెలియజేసారు.